# మెదక్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే...

**కాంగ్రెస్ బిజెపిని ఎన్నికల్లో బొంద పెట్టాలి**

**రూ.100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి సేవ చేస్తాం...**

**బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కుమ్మరి కనకయ్య**



మెదక్ లోక్‌సభ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి గెలవడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కుమ్మరి కనకయ్య అన్నారు. సోమవారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుమ్మరి కనకయ్య మాట్లాడుతూ గతంలో సిద్దిపేట జిల్లాకు కలెక్టర్‌గా పనిచేసి జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వెంకట్రామిరెడ్డికి ప్రజల మద్దతు అన్నివేళలా ఉంటుందని తెలిపారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి పేరును మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే ఇతర పార్టీలకు కనీసం ఓటు అడిగే అర్హత కూడా లేదన్నారు. పదవుల కోసం పాకులాడిన చరిత్ర బీజేపీ అభ్యర్థిది అయితే ప్రగతి కోసం కష్టపడ్డ చరిత్ర వెంకట్రామిరెడ్డిదని కొనియాడారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల కృషితో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధిలో ముందు వరసలో నిలిచిందన్నారు. బీఆర్ఎస్ హాయంలో జరిగిన అభివృద్ధి, పూర్తైన ప్రాజెక్టులు బీఆర్ఎస్ పార్టీని మెదక్ పార్లమెంట్ స్థానంలో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. అమలకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఓట్ల కోసం అధికారం కోసం బిజెపి ఎవరి మధ్యనైనా చిలికను సృష్టించగలరని ప్రపంచంలోనే విస్తరించే ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని అబద్ధాల ప్రచారం చేస్తున్నారని.అన్నారు దేవుడీ పేరు ఉపయోగించి అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. దేవుడు అందరికీ దేవుడే అని చెప్పారు.మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తామన్నారు. వెంకట్రామిరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు.



## గ్రామపంచాయతీ సిబ్బందికి బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం అందజేత

వాయిస్ టుడే/ జగాదేవపూర్ మండల్/ ఏప్రిల్ 22: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని జగదేవ పూర్ మండలం బిజీ వెంకటాపూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి దేవయ్య కు గ్రామపంచాయతీ సెక్రెటరీ వెంకన్న మరియు తాజా మాజీ సర్పంచ్ మంజుల రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువసేన యూత్ సభ్యులు అందజేయడం జరిగింది.గత 14 తేదీన ప్రపంచ మేధావి జ్ఞానానికి ప్రతీక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు గ్రామంలో నిర్వహించారు. అనంతరం సోమవారం రోజున గ్రామపంచాయతీ సిబ్బందికి ఆయన గుర్తుగా చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అరిగే భాను మాట్లాడుతూ అంబేద్కర్ యువసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు విలువలను మరియు భారత రాజ్యాంగం గురించి దేశ ప్రజలకు ఉన్నత ప్రభుత్వ అధికారులు అవగాహన కల్పించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో చెక్కల పరమేశ్వర్ పోకల బాబు చెక్కల వెంకటేష్, అరిగే భాను యాదగిరి, బాబు,పరమేష్,ప్రశాంత్, నవీన్, కనకయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాట తప్పిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

**గెలిచి మాట తప్పుతున్న**

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 22: బాల్ నగర్ మండల్ నమ్య తండ గ్రామపంచాయతీకి రోడ్డు వేస్తామని మోసం చేస్తున్న ఎమ్మెల్యేలు బి ఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి , మాట ఇచ్చి తప్పారు కాంగ్రెస్ ప్రభుత్వంలో 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పుతున్న మరో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి , జరగబోయే పార్లమెంట్ ఎంపీ ఎలక్షన్లో డీకే అరుణమ్మ మహబూబ్ పార్లమెంట్ అభ్యర్థి బిజెపి మోడీ ప్రభుత్వంలో గెలవంగానే ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద కచ్చితంగా బిజెపి ప్రభుత్వం గెలుపొందిన వెంటనే బాల్ నగర్ మండల్ నమ్య తండ గ్రామపంచాయతీ వరకు రోడ్డు వేయిస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతున్న స్వభావత్ కుమార్ నాయక్ బీజేవైఎం అధ్యక్షులు బాలానగర్ మండల్ జడ్చర్ల నియోజకవర్గం మహబూబ్ నగర్ జిల్లా నో ఉన్నటి చిన్నచిన్న తండాలు మరింత అభివృద్ధి చెందాలంటే అది బిజెపి పార్టీ ప్రభుత్వం నుండి సాధ్యమవుతుందని అన్నారు 10 సంవత్సరాల బిఆర్ఎస్ ఏం చేయలే అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలు అమలు కాలే ఎలక్షన్ సాకులతో ప్రజలు మోసం చేస్తున్న బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మోసగిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.






# తెలంగాణ- చత్తీస్గడ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ డిజిపి పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం,ములుగు,భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన డీజిపి**

**రాబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి డిజిపి రవి గుప్తా**

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్22) సోమవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి రవిగుప్తా హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా చర్ల మండలం చెన్నాపురం,పూసుగుప్ప, ఉంజుపల్లిలో గల పోలీసు భద్రతా బలగాల క్యాంపులను సందర్శించారు.డీజిపి తో పాటు అడిషనల్ డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి,గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ ఐపిఎస్ సి ఆర్ పి ఎఫ్ సౌత్ జోన్ అడిషనల్ డీజిపి రవిదీప్ సింగ్ సాహి, సి ఆర్ పి ఎఫ్ సౌత్ సెక్టార్ హైదరాబాద్ జోన్ ఐజిపి చారుసిన్హా ఐపిఎస్,ఎస్ఐబి ఐజీపి సుమతి ఐపిఎస్ లు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.క్యాంపుల సందర్శనలో భాగంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి డీజిపి పలు సూచనలు చేశారు.నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని, అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం హెలికాప్టర్ ద్వారా సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నకు చేరుకొని అక్కడ భద్రాద్రి కొత్తగూడెం,ములుగు,భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు జిల్లాల ఎస్పీలతో ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.డిజిపి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.చెక్ పోస్ట్ల వద్ద పనిచేస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అక్రమంగా నగదు,మద్యం రవాణాను అడ్డుకోవాలని సూచించారు.గత ఎన్నికల్లో మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.అనంతరం డిజిపి గతో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ,ములుగు ఎస్పీ డా.శబరీష్ ఐపిఎస్,భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ప్రభాకర్ ఖరే ఐపిఎస్, ఎస్ఐబి ఎస్పీ రాజేష్,ఓఎస్డి కొత్తగూడెం సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ జితే ఐపిఎస్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, CRPF అధికారులు ఆర్.కె పాండా,ఎం.కె మీనా,మోహన్,రితేష్ కుమార్ మరియు డీఎస్పీలు,సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.పి పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిగా కొండ అప్పారావు నామినేషన్..!



వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 23 మేడిపల్లి : సోమవారం ఉదయం కీసర కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిగా కొండ అప్పారావు నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జాకట శ్రీనివాస్ చేతుల మీదగా చేయడం జరిగింది. అనంతరం మీడియా మిత్రులతో జాకట శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్పీ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కొండ అప్పారావు మల్కాజ్గిరి ఎంపీగా పోటీ చేస్తున్నందుకు చాలా సంతోషకరం, సామాన్య ప్రజల రాజ్య నిర్మాణం కొరకు సంక్షేమం కొరకు ఆర్ఎస్పీ పార్టీ ఎంపీ అభ్యర్థి కొండ అప్పారావు కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా ఓటర్ మహాశయులను కోరుతున్నాను అని అన్నారు. అనంతరం మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి కొండ అప్పారావు మాట్లాడుతూ ఈ గొప్ప అవకాశం కల్పించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జాకట శ్రీనివాస్ కి, ప్రధాన కార్యదర్శి మీర్ అలీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ఆర్ఎస్పీ పార్టీని బలపరుస్తూ, సామాన్య ప్రజల రాజ్యాధికార నిర్మాణం కొరకు, సామాన్య ప్రజల సంక్షేమం కొరకు పాటుపడతానని తెలియజేశారు.

## పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు కన్వర్షన్ G.O. లేకుండా అక్రమంగా కొనసాగుతున్న కాంట్రాక్ట్ లెక్చరర్‌ని తొలగించాలి

**గెస్ట్ ఫ్యాకల్టీ అధికార ప్రతినిధి కొండగొర్ల చంద్రశేఖర్**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 2024 (వాయిస్ టుడే) : రాష్ట్రంలోని డిగ్రీ కళశాలల్లో ఆఫీస్ మేనేజ్మెంట్ కోర్సు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుకు ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా కొంత మంది డిగ్రీ కాంట్రాక్ట్ లెక్చరర్ లు కొనసాగుతున్నారని దాని వల్ల ప్రభుత్వం పై కోట్ల రూపాయలు భారం పడుతోందని అన్నారు. ప్రభుత్వం G.O. ఉత్తర్వులు, కమిషనర్ ప్రొసీఈడింగ్ లు లేకుండా అక్రమంగా కొనసాగుతున్నారని, రాజకీయ పలుకుబడి, కోవర్టు విధానాలతో కొనసాగుతూ 25 సంవత్సరాలుగా ఒకే స్థానంలో కొనసాగుతూ పాతుకుపోయారని ఆరోపించారు. ప్రభుత్వము ముక్స్ లో ఆన్లైన్ లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు నిర్వహించాలని యూజీసీ నిబంధనలు ఉన్నా కాంట్రాక్ట్ లెక్చరర్ అక్రమంగా రాజకీయ పలుకుబడి ఉపయోగించి ఆఫ్ లైన్ లో ఉన్నారని, రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలో ఉన్నా హిందీ లెక్చరర్ లకు వర్క్ లోడ్ ఉన్నా వారికి అవకాశం కల్పించకుండా కేవలం అడ్మినిస్ట్రేషన్ వారికి మాత్రం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కాంట్రాక్ట్ లెక్చరర్లు తీసుకున్నా వేతనాలు రికవరీ చెయ్యాలని, వారిని తొలగించాలని ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించనున్నట్లు వారు తెలిపారు.



## అరుణ గెలుపు పాలమూరు అభివృద్ధికి మలుపు

మక్తల్ ఏప్రిల్ 22 వాయిస్ టుడే ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మక్తల్ మున్సిపాలిటీ 8వ వార్డు కొత్త గార్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి తరపున పాలమూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డీ.కే.అరుణను భారీ మెజారిటీతో గెలవాలని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధినీ ప్రజలకు వివరిస్తూ అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు ప్రధాని మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని పాలమూరు ఎంపీ అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత మాన అందరిపైన ఉందని ప్రస్తుతం గ్రామస్థాయిలో ఉన్న ప్రతి అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులేనని మరియు భారత్ రక్షణరంగా వ్యవస్థ దృఢంగా ఉండటానికి ముఖ్య కారణం మోడీ ప్రభుత్వం అని గ్రామ ప్రజలకు ఇంటింట తిరిగి ప్రచారం చేశారు గత ప్రభుత్వాలు 60 సంవత్సరాలు చేయలేని పనులు 370 ఆర్టికల్.రామమందిరం. త్రిబుల్ తలక్ వంటి కఠినమైన నిర్ణయాలను మోడీ ప్రభుత్వం కేవలం 10 సంవత్సరాలలో చేసి అమలుపరిచిందని గ్రామస్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ రాజాగౌడ్ బిజెపి నాయకులు రమేష్ అంజి మహదేవ్ అంజప్ప రాజు చిన్న అంజి సంతోష్ శివ నరసింహ తదితరులు పాల్గొన్నారు

## లైన్ ఎస్ రమేష్ రావు కి లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సంస్థ ద్వారా గుర్తింపు



మక్తల్ ఏప్రిల్ 22 వాయిస్ టుడే ప్రతినిధి: సికింద్రాబాద్ నందలి క్లాసిక్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు డిస్టిక్ గవర్నర్ లయన్ హరినారాయణ అధ్యక్షతన నిర్వహించిన 8వ 320A డిస్టిక్ కన్వెన్షన్ నందు 2022-23 సంవత్సరంలో జోన్ చైర్మన్ గా డిస్టిక్ 320Aలో అత్యుత్తమ సేవలను అందించినందుకు లైన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమాకు చెందిన ప్రస్తుత రీజియన్ చైర్మన్ లయన్ రమేష్ రావు mjfకి లైన్స్ అంతర్జాతీయ సంస్థ సర్టిఫికెట్ మరియు పిన్ ద్వారా సన్మానించడం జరిగింది ఇట్టి అంతర్జాతీయ సంస్థ నుండి గుర్తింపు పొందడంలో సహకరించిన ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లైన్ జూలూరి రఘుకి, జోన్ 2 నందలి లైన్స్ క్లబ్ సభ్యులకు,మరియు జోన్ సమావేశాలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన లైన్స్ క్లబ్ మక్తల్ భీమా సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డ్స్ రావడం వల్ల భవిష్యత్తులో లైన్స్ క్లబ్ ద్వారా సమాజానికి సేవలను అందించడంలో తమ బాధ్యతలను పెంచిందని తెలియజేశారు.

## ఎంతకూ తగ్గని ఎండలు!

**నల్లగొండ జిల్లా టిక్యా తండాలో 45 డిగ్రీలు.. నేడు, రేపు మోస్తరు వానలు**

సూరీడు రోజురోజుకు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. సోమవారం నల్లగొండ జిల్లా టిక్యా తండాలో అత్యధికంగా 45 డిగ్రీలు నమోదైంది. అదే జిల్లా బుగ్గబావిగూడ, మాడుగులపల్లి, సూర్యాపేట జిల్లా మామిళ్లగూడెంలో 44.9, నల్లగొండ జిల్లా మాటూర్‌లో 44.7, మహబూబాబాద్ జిల్లా కొమ్ములవంచలో 44.6, నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో 44.4, అదే జిల్లా తిమ్మాపూర్, ఇబ్రహీంపేటలో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నాలుగైదు జిల్లాలు మినహా మిగిలిన అన్నిటికి మంగళ, బుధవారాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ రెండ్రోజులు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశముందని వెల్లడించింది. ఇక దేశవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో అసాధారణ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని.. 4 నుంచి 6 డిగ్రీల మేరకు పెరిగాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది.

